ప్రజాశక్తి
మంగళవారం 21 నవంబర్ 2023 8 పేజీలు
గుంటూరు పల్నాడు





నీటిమూటగా వాటర్ గ్రిడ్


వాటర్ గ్రిడ్ ఏర్పాటైతే దానికి నీరందించాల్సిన బుగ్గవాగు రిజర్వాయర్ (ఫైల్)

- ఉత్తుత్తి జీవోలతో ఊరించిన ప్రభుత్వం
- నాలుగేళ్లవుతున్నా విడుదలవ్వని నిధులు
- 9 నియోజకవర్గాల్లో తొలగని తాగునీటి సమస్యలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆర్భాటంగా ఉత్తర్వులు ఇవ్వడం, ఆ తరువాత ఉత్త చేతులు చూపడం ప్రభుత్వ పెద్దలకు అలవాటుగా మారింది. పల్నాడు ప్రాంతంలో తాగునీటి సమస్యను శాశ్వత పరిష్కరిచేందుకు వాటర్ గ్రిడ్ పేరుతో రూ.2665 కోట్ల అంచనాలతో పరిపాలన ఆమోదం తెలుపుతూ 2017 జనవరి 17న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులు వచ్చి దాదాపు నాలుగేళ్లవుతున్నా ఇంత వరకు కదలిక లేదు. గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో 9 నియోజకవర్గాల పరిధిలో 450 గ్రామాలకు రక్షిత తాగునీటి వసతి కల్పించేందుకు ఈ ఉత్తర్వులు ఇచ్చినా ఇంత వరకు పనులకు సంబంధించి టెండర్లు ఖరారు కాలేదు. మరో మూడు నెలల్లో ఎన్నికల షెడ్యూలు వచ్చే అవకాశం ఉంది. వైసిపి ప్రభుత్వ హయంలో చేపట్టాల్సిన ఈ ప్రాజెక్టు కాగితాలకే పరిమితమైంది.

నిధులివ్వకుండా, పనులు చేపట్టకుండా ఉత్తుత్తి జీవోలు ఇవ్వడం వల్ల ప్రజల్లో అభాసుపాలవుతున్నామని వైసిపి నేతలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైకి మాట్లాడటానికి ధైర్యం చేయకపోయినా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఐదేళ్ల కాలపరిమితికి కూడా పూర్తికాకపోవడంతో ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి వైసిపి నేతలకు ఇరకాటంగా మారింది.

పల్నాడు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు, గుంటూరు జిల్లా పరిధిలో తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు కలిపి తాగునీటి సరఫరా కోసం వాటర్ గ్రిడ్ పేరుతో పైపు లైను పనులు చేపట్టాలని నిర్ణయించారు. నాగార్జున సాగర్ నుంచి బుగ్గవాగు ద్వారా తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాలకు తాగునీటిని అందజేసేందుకు ఈ నిధులు కేటాయించారు. బుగ్గవాగులో వేసవిలో సైతం నీటికి ఇబ్బంది ఉండదు. పల్నాడు ప్రాంతంలోని మాచర్ల, గురజాల, వినుకొండ, నరసరావుపేట, సత్తెనపల్లె, పెదకూరపాడు, చిలకలూరిపేట నియోజకవర్గాల పరిధిలో 450 గ్రామాల్లో రక్షితనీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. సురక్షితమైన తాగునీటిని 2లో



గుంటూరులో నిరసన తెలుపుతున్న కార్మికులు

హామీ మేరకు పర్మినెంట్ చేయండి

సమస్యల పరిష్కారం కోసం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మున్సిపల్ కార్మికుల నిరసన, అధికారులకు వినతులు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లాల విలేకర్లు

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు, మంగళగిరి, పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో సోమవారం ఆందోళనలు చేపట్టారు. మంగళగిరిలోని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నాలో ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో హామీనిచ్చారని, దాని ప్రకారం మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18500 వేతనం ఇవ్వాలని కోరారు. మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి అనుగుణంగా కార్మికులను పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ధర్నాలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ మంగళగిరి పట్టణ అధ్యక్షులు పి.పూర్ణచంద్రరావు, సిఐటియు నాయకులు ఎం.బాలాజీ, కె.దుర్గ, బంగారు జ్యోతి, జి.ఏసుబాబు, ఎం.నరసింహారావు, పి.దుర్గ పాల్గొన్నారు.

గుంటూరులో నగరం గోరంట్లలోని మున్సిపల్ కార్మికుల మస్టర్ వద్ద నిరసనలో ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడారు. 2లో



నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు


గుంటూరులో బాణసంచా కాలుస్తున్న టిడిపి నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య

చంద్రబాబుకు బెయిల్‌తో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి, తెనాలి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు హైకోర్టు సోమవారం సాధారణ బెయిల్ మంజూరు చేయడంతో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నాయి. గుంటూరులోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ఇన్‌చార్జులు కోవెలమూడి రవీంద్ర, నశీర్ అహ్మద్, నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ సంబరాల్లో పాల్గొన్నారు. సీనియర్ నాయకులు నిమ్మల శేషయ్య ఆధ్వర్యంలో గుజ్జనగుండ్ల సెంటర్‌లో టపాసులు కాల్చారు. తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధర్యంలో బాణసంచా కాల్చారు. తెనాలి పట్టణం కొత్తపేటలోని టిడిపి కార్యాలయం నుంచి నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా మార్కెట్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకొని నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు టి.హరిప్రసాద్, నాయకులు మహమ్మద్ ఖుద్దూస్, కనక రాంబాబు, కె.శ్రీనివాసరావు, డాక్టర్ వి.శేషగిరిరావు, ఆర్.చిన్ని, జె.మహేష్, కె.రమాదేవి, బి.అరుణ, డి.అనిత పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు


అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి


ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) గుంటూరు జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. ఆదివారం పొన్నూరులో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశాల్లో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికైన కమిటీ సభ్యుల వివరాలను జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమవారం విడుదల చేశారు. నూతన అధ్యక్షులుగా బి.ఆదిలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఎం.కళాధర్, గౌరవాధ్యక్షులుగా పి.వి.శ్రీనివాసరావు, సహాధ్యక్షులుగా జి.వెంకటేశ్వర్లు, ఎఎల్.శివపార్వతి, కోశాధికారిగా ఎమ్‌డి.గయాసుద్దౌలా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శులుగా సిహెచ్.ఆదినారాయణ, కె.సాంబశివరావు, డి.సాయికృష్ణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందయ్య, టి.ఆంజనేయులు, యు.రాజశేఖర్, జి.వి.ధనలక్ష్మి, కె.కేదార్ నాథ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీతో రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమ కుమారి ప్రమాణస్వీకారం చేయించారు.

జిజిహెచ్‌లో అగ్నిప్రమాదం

తృటిలో తప్పిన భారీ నష్టం 2 లో

నాణ్యమైన పత్తిని తెచ్చి మద్దతు ధర పొందండి

సిసిఐ కొనుగోలు కేంద్రం ప్రారంభంలో మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్


పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రంలోనే రైతులు తమ పత్తిపంటను అమ్ముకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సూచించారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి రాంబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు మార్కెట్ కమిటీ చైర్మన్ పి.బాబురావు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని, నాణ్యమైన పంటను 2లో



సాయం అందిస్తున్న కొత్త రామకృష్ణ తదితరులు

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పేద విద్యార్థికి సత్తెనపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.20 వేల రూపాయలు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. ఈ మేరకు అచ్చంపేటకి చెందిన వీరవల్లి వెంకట సాయితేజ పది, ఇంటర్‌లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణుడై ప్రస్తుతం బీటెక్ మొదటి సంవత్సరం చదువుతూ ఉన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇది తెలిసిన సత్తెనపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొత్త రామకృష్ణ వారికి స్థానిక అమ్మవారి దేవాలయంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షులు మధుసూదన్‌రావు, మాజీ అధ్యక్షులు కొత్త లక్ష్మయ్య ద్వారా సాయం అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్య, వైద్యానికి ప్రత్యేక చొరవ చూపించి దాతల సహకారంతో సాయం చేస్తున్నట్లు చెప్పారు. తమ దృష్టికి వచ్చిన వారికి వీలైనంతవరకు సాయం చేయడానికి ముందుంటామన్నారు. సాయానికి ముందుకొచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షులు సింగరి మధు మాట్లాడుతూ పదవి అలంకారప్రాయం కాకుండా బాధ్యతగా నిర్వహిస్తున్నారని, అలాంటి వారికి తమ సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎం.రమేష్, వి.ప్రసాద్, కె.విశ్వేశ్వరరావు, సిహెచ్.వాసు, ఎ.సుమన్, జి.రవికృష్ణ, కె.హరే రామచంచయ్య, టి.సుధాకర్, శ్రీనివాసు పాల్గొన్నారు.



పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ పల్నాడు జిల్లా కమిటీ కృషి చేస్తుందని అధ్యక్షులు మానం సుబ్బారావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద గల అసోసియేషన్ భవనంలో సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. సుబ్బారావు మాట్లాడుతూ పెన్షనర్లు పెన్షన్ అందుకోవడంలో తమకు ఏమైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముందుగా ఇటీవల మృతి చెందిన సంఘం సభ్యులకు సంతాపం ప్రకటించారు. అసోసియేషన్ కార్యదర్శి సిసి ఆదెయ్య, కోశాధికారి జి.రాఘవయ్య, గౌరవాధ్యక్షులు జి.అప్పిరెడ్డి, సహాధ్యక్షులు కె.సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ పి.నాగభూషణం, పి.సుబ్బారావు, పి.హనుమంతరావు, షేక్ హుస్సేన్, సీతారామయ్య, ఎల్.రంగనాయకులు, ఎ.మాధవరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్‌పై హర్షం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి రెగ్యులర్ బెయిల్ రావడం ఎంతో సంతోషకరంగా ఉందని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. ఈ మేరకు వారు సోమవారం వేర్వేరుగా ప్రకటనలు జారీ చేశారు. ఇదిలా ఉండగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

హామీ మేరకు పర్మినెంట్ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ కార్మికులు చేసిన పోరాటాల సందర్భంగా వైసిపి నాయకులు పాల్గొని మద్దతు తెలియజేశారని, తమ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని హామీలు గుప్పించారని, అధికారంలోకి వచ్చాక మాత్రం ఆ హామీలను అటక్కెక్కించారని విమర్శించారు. మున్సిపల్ కార్మికుల ందరినీ ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చి 'ఎంప్లాయీ' అని నమోదు చేయడంతో వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా నిలిచిపోయాయన్నారు. మరోవైపు ఉద్యోగులకు రావాల్సిన జీత భత్యాలు, ఇతర సౌక్యాలు ఏవీ వీరికి దక్కట్లేదన్నారు. 99.5 శాతం హామీలు అమలు చేశామంటున్న ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు గుర్తు లేవా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త సమ్మెకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కె.శివయ్య, జిల్లా నాయకులు కాళంగి భాగ్యరాజు, జిఎంసి వెహికల్ షెడ్ కమిటీ సభ్యులు యేసురాజు, కార్మికులు రామకోటమ్మ, రాంబాయ్, కారం శివయ్య, లక్ష్మీ, అక్కమ్మ, చెంచయ్య పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేసి కమిషనర్ ఎం.రామ్మోహనరావుకు వినతిపత్రం ఇచ్చారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పారిశుధ్య కార్మికులు పని చేసినా వారిపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. రెండేళ్ల నుండి కొబ్బరి నూనె, ఏడాది నుండి చెప్పులు, సబ్బులు, ఇతర రక్షణ పరికరాలు, పనిముట్లు ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. కార్మికులను ఆప్కాస్‌లో చేర్చి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. మృతి చెందిన పారిశుధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని, పిఎఫ్ నిధులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలు, వారాంతపు, పండగ సెలవులు అమలు చేయాలని కోరారు. నిరసనలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.సాల్మన్‌రాజు, నాయకులు ఎస్.వెంకటేశ్వరరాజు, టి.మల్లయ్య, డి.యోహాను, కార్మికులు వీరకుమార్, పి.ఏసు, నరసింహారావు, జాను, ఇశ్రాయేలు, విజయలక్ష్మి, లుదియమ్మ, గురవయ్య పాల్గొన్నారు.

సత్తెనపల్లిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలో సిఐటియు నాయకులు ఎం.జగన్నాథరావు మాట్లాడారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ సాంబశివరావుకు వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ అధ్యక్షులు సిహెచ్.పెదవెంకయ్య, కార్మికులు పి.నాగేంద్రం, మల్లేశ్వరి, వై.కోటేశ్వరమ్మ, జి.వెంకాయమ్మ, జి.విజయ, ఎం.సత్యవతి, జి.దుర్గా పాల్గొన్నారు. మాచర్ల మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేసి కమిషనర్ ఇవి రమణబాబుకు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి బి.మహేష్ మాట్లాడుతూ పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగాల్లో 20-25 ఏళ్లుగా అనేకమంది నామమాత్రపు వేతనాలతో పని చేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రతా లేదని అన్నారు. 10,117 మందిని పర్మినెంట్ చేస్తున్నట్లు గత నెల 21న విడుదల చేసిన జీవో 114లో ప్రభుత్వం పేర్కొన్నా వారిలో ఒక్క మున్సిపల్ ఉద్యోగి కూడా లేకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు రమణ, ఇసాక్, మరియమ్మ, సాగర్‌బాబు, యు.రమణ పాల్గొన్నారు.







నీటిమూటగా వాటర్ గ్రిడ్

(మొదటి పేజీ తరువాయి)

అందించేందుకు ఈ పథకాన్ని రూపొందించారు.

రోజూ ప్రతి మనిషికి గ్రామీణ ప్రాంతాల్లో 100 లీటర్లు, పట్టణ ప్రాంతాల్లో అయితే 135 లీటర్లు నీరు సరఫరా చేసేలా మార్గదర్శకాలు రూపొందించారు. పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు నాగార్జున సాగర్ జలాశయం అందుబాటులో ఉన్నా తాగునీరు లభించని పరిస్థితి నెలకొంది. వినుకొండ నియోజకవర్గం పరిధిలో పలు గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్యా తీవ్రంగా ఉంది. రక్షిత నీటి పథకాలు నిర్వహణలో గ్రామపంచాయతీల అలసత్వం వల్ల తరచూ మరమ్మతులకు గురై సకాలంలో తాగునీరు లభించని పరిస్థితులు నెలకొన్నాయి. మాచర్ల నియోజకవర్గంలో 600 నుంచి వెయ్యి అడుగుల వరకు బోర్లు నిర్మించినా తాగు నీరు రావడం లేదు. సాగర్ చెంతనే ఉన్న కృష్ణా జలాలను సరఫరా చేయటానికి ఇప్పటివరకు నిధుల కొరతతో అధికారులు ఆపసోపాలు పడుతున్నారు.

పులిచింతల జలాశయంపై ఎత్తిపోతల నిర్మాణం చేపట్టడం ద్వారా గురజాల, పెదకూరపాడు, నియోజకవర్గాలతోపాటు సత్తెనపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు తాగునీరు అందించాలని గత ప్రభుత్వంలో కొంత మంది ఎమ్మెల్యేలు ప్రతిపాదించినా కార్యరూపం దాల్చలేదు. ఈ ప్రతిపాదనను వైసిపి ప్రభుత్వం కనీసం పరిశీలన కూడా చేయలేదు. చిలకలూరిపేట, సత్తెనపల్లి నియోజక వర్గాల్లోని గ్రామాలకు కూడా నిత్యం తాగు నీరు లభించని పరిస్థితి నెలకొంది. ప్రతిఏటా వేసవిలో చిలకలూరిపేట, వినుకొండ పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి ఎదురవుతోంది. వినుకొండ గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి నిధుల కోసం వత్తిడి చేయడంలో ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించడం లేదు. జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీటి వసతి కల్పించుకోవాలని కేంద్రం సూచిస్తుంది. జలజీవన్ మిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వకపోవడం వల్ల ఈ పనులు ముందుకు సాగడం లేదు.



విద్యార్థులు, ఉపాధ్యాయులతో క్లబ్ బృందం

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన లైన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అయితా నగర్ డగ్లస్ మెమోరియల్ రెసిడెన్షియల్ ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కె సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ క్లబ్ అధ్యక్షులు సాతులూరి రాంబాబు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎన్ కష్ణమోహనరావు, వి సాంబశివరావు, ఎన్ శ్రీ కుమార్, పి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని సిహెచ్ స్వర్ణలత, ఎం.సుజాత, ఎన్ దిలీప్ పాల్గొన్నారు.

ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు తాడికొండ జెడ్‌పి పాఠశాల విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - తాడికొండ

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నవంబర్ 22 నుండి 24 వరకు కర్నూల్ జిల్లా నంద్యాల పట్టణంలో నిర్వహించే బాలికల అండర్-19 రాష్ట్రస్థాయి పోటీలకు తాడికొండ శ్రీ



వెల్లంకి వెంకటప్పయ్య హైస్కూల్ 9 వతరగతి విద్యార్థిని మల్యాల సాధనశ్రీ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పెరికల దేవరాజు సోమవారం తెలిపారు. ఖోఖోలో గుంటూరు జిల్లా జట్టుకు సాధనశ్రీ ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థినితోపాటు ఆటలో తర్ఫీదు ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు సుంకర శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందనందించారు.

జిజిహెచ్‌లో అగ్నిప్రమాదం

తృటిలో తప్పిన భారీ నష్టం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లోని 225 వార్డులో సోమవారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. ఎసి మిషన్, ఎలక్ట్రిక్ బాక్సులు దగ్ధమయ్యాయి. దట్టమైన పొగ అలుముకోవడంతో రోగులు ఉక్కిరిబిక్కిరయ్యారు. అధికారులు జోక్యం చేసుకుని మంటలను అదుపు చేయించారు. వార్డులోని రోగులను మరో వార్డుకు తరలించారు. ఆస్పత్రి పాత బిల్డింగ్‌లోని ఆపరేషన్ అనంతరం చికిత్సలు అందించే ఈ వార్డులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల వచ్చిన మంటలను అదుపులోకి తెచ్చామని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆస్పత్రిలో విద్యుత్ పరికరాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్టు విమర్శలు వస్తున్నాయి.

నాణ్యమైన పత్తిని తెచ్చి మద్దతు ధర పొందండి

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలని సిసిఐ బయ్యర్‌ను మంత్రి ఆదేశించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బాబురావు మాట్లాడుతూ పంట నాణ్యతను బట్టి ధర లభిస్తుందన్నారు. కనీస మద్దతు ధరగా క్వింటాళ్‌కు రూ.7,020గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎ శ్రీధర్‌రెడ్డి, యార్డు కార్యదర్శి ఇస్మాయిల్, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్లం విజయభాస్కర్‌రెడ్డి, యార్డు మాజీ చైర్మన్ ఆర్.పురుషోత్తం, వైసిపి నాయకులు సిహెచ్.సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు సహార మౌలాలీ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదుల వెల్లువ

ప్రజాశక్తి -మేడికొండూరు

తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించగా అర్జీలతో అధికంగా ప్రజలు వచ్చారు. రేషన్ కార్డ్, పొలాలు, ఇంటి స్థలాల హద్దురాళ్ల విషయాల్లో అనేక సమస్యలతో ప్రజలు అధికారులు ఎదుట తమ గోడు వెళ్ళబోసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎంపిడిఒ కుంచం ప్రభాకర్‌రావు, ఇఒపిఆర్‌డి రవికుమార్, హౌసింగ్ ఎఇ దివ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.



రోడ్డు రోలర్ ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం రచ్చమలపాడు గ్రామానికి చెందిన మోడేపల్లి ఆంజనేయులు, కార్పెంటర్ గా పనిచేస్తుంటారు. రోజువారీ విధుల్లో భాగంగా మాచర్ల వెళు తుండగా మాచర్ల - శ్రీశైలం ప్రధాన రహదారి పనులు చేస్తున్న రోడ్డు రోలర్ బలంగా ఢీ కొట్టడంతో ద్విచ్రవాహనంపై ఉన్న ఆంజనేయులు ప్రక్కనే ఉన్న గుంతలో పడిపోయాడు. రాళ్లపై పడడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ సరైన సదుపాయాలు లేవని నరసరావుపేట ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం నరసరావుపేట లో చికిత్స పొందుతున్నారు. వైద్యులు లిబ్రెయిన్ డెడ్ అయినట్లుగా కుటుంబ సభ్యులకు ప్రాథమికంగా సమాచారం అందించారు. రోడ్డు రోలర్ డ్రైవర్ వెనుకనున్న వాహనదారులను చూసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-దుగ్గిరాల



ఆత్మకూరి తేజ

దుగ్గిరాల గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి తెనాలి విజయవాడ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక గణేష్ పురం కు చెందిన ఆత్మకూరి తేజ (22) మరణించాడు. సేకరించిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సుమారు 11 గంటల 30 నిమిషాల సమయంలో తెనాలి నుండి దుగ్గిరాల ద్విచక్ర వాహనంపై వస్తున్న తేజ రోడ్డు మరమ్మత్తుల నిమిత్తం వేసి ఉన్న రాళ్లగుట్టను తప్పించబోయి కుడి వైపుకు వెళ్లి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టాడు. ఈ క్రమంలో అతనికి తీవ్రంగా గాయాలు అయ్యాయి, ద్విచక్ర వాహనం తుక్కుతుక్కు కాగా కారు టైరు పగిలిపోయినది. క్షతగాత్రుడిని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం అక్కడనుండి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మతి చెందాడు .ఇన్చార్జ్ ఎస్సై ఎం శివ నాంచారయ్య ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి- క్రోసూరు

అచ్చంపేట మండలం గింజుపల్లి తండాకు చెందిన ధారవత్ చిరంజీవి నాయక్ కుమార్తె ధారవత్ మోక్షిత(5 సంవత్సరాలు) కాళ్లు వంకర తిరిగి నడవలేని పరిస్థితిలో ఉన్న ఆమె ఆపరేషన్ కు సుమారు రెండు లక్షల రూపాయలు అవసరమని, తమకు అంత ఆర్థిక స్థోమత లేదని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దృష్టికి తీసుకు వచ్చారు. అచ్చంపేట మండలం నీలేశ్వరపాలెం తండాకు చెందిన రమేష్ నాయక్ కిడ్నీలు పాడైపోయాయి. అందుకు అవసరమైన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నామన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి వారు తీసుకెళ్లారు. మొన్నీమధ్య మాచర్లలో జరిగిన ముఖ్య మంత్రి సభ వద్ద స్పందన సెల్‌కు వీరిని తీసుకొని వెళ్లారు. మానవతా దృక్పథంతో వీరికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించారు. క్రోసూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే అందజేశారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని పెద కొండూరు గ్రామం సమీపంలో కష్ణా నది పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు .వీరిని మంగళవారం తెనాలి కోర్టుకు హాజరపరచనున్నారు. హెడ్ కానిస్టేబుల్ అశ్విని కుమార్ కేసు నమోదు.



'జగన్ పాలన అవినీతిమయం'

ప్రజాశక్తి- క్రోసూరు

రహదారులపై గోతులు కూడా పూడ్చలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని అన్నారు. తెలుగుదేశం , జనసేన పార్టీల ఉమ్మడిగా చేపట్టిన 'గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది'కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాడు బాషా మాట్లాడుతూ జగన్ పాలన మొత్తం అవినీతిమయంగా మారిపోయిందని, నేతలు సైతం దోచుకోవడంలో నిమగ్నమైపోయారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ధ్వంసమైన రోడ్లను చూస్తూ వైసిపి నాయకులు నిద్రపోతున్నారని, ప్రజలు కష్టాలను గాలికొదిలేశారని విమర్శించారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందన్నారు. మొగల్ జాను బడే, వల్లాల వెంకటేశ్వరరావు, సమీర్, దుద్దుల యోహాను, బండారు మైసూర్, నాగిరెడ్డి (పార్యం), జనసేన నాయకులు ఎర్రశెట్టి రామకృష్ణ, కె.శివనాగేశ్వరరావు, శాఖమూరి శ్రీనివాసరావు, శ్రీ రామ్, శెట్టి వెంకట్రావు, నాగకోటి, కంభపుశీవ నాగేశ్వరరావు, గారట బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నకరికల్లులో ' వై ఏపీ నీడ్స్ జగన్'

ప్రజాశక్తి-నకరికల్లు

గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల వద్ద కు పాలనను తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని వైసిపి నాయకులు తెలిపారు. నకరికల్లు గ్రామ సచివాలయం 2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సచివాలయం 2 పరిధిలో జరిగిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. 34 కోట్ల 75 లక్షల 10వేల 083 రూపాయల సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు భవనం రాఘవరెడ్డి అధ్యక్షత వహించారు. వైసిపి నాయ కులు పక్కాల సూరిబాబు మాట్లాడుతూ రైతులకు వడ్డీ లేని రుణాలు, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం, కులం మతం, ప్రాంతం, పార్టీ చూడ కుండా సంక్షేమ సంక్షేమ పథకాలు అందించార ని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్సిపి జండా ఎగరవేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మేడం ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.హుస్సేన్ బి బాషా, సర్పంచ్ పరస అంజమ్మ, మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శాగం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 29,271
మిర్చి ఎగుమతి	: 26,681
మిర్చి నిల్వ	: 11,362

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 23,500
నెం.5	9,500 - 18,500
341	9,000 - 20,500
4884	17,505 - 17,505
సూపర్ 10	22,000 - 22,000
	నాన్ ఎసి
తేజ	8,500 - 24,000
బడిగి	13,000 - 23,500
దేవనూరు డీలక్స్	9,000 - 20,000
తాలుకాయలు	6,000 - 12,500
	ఎసి
334	15,000 - 23,200
నెం.5	8,500 - 17,000
341	13,500 - 20,500
4884	15,000 - 17,500
తేజ	9,000 - 24,000
బడిగి	9,000 -25,000
దేవనూరు డీలక్స్	17,000 -17,500
తాలుకాయలు	7,000 -11,000

'పర్యావరణాన్ని పరిరక్షించాలని గ్రామ సర్పంచ్ కు చెపుదాం'

ప్రజాశక్తి - దుర్గి

'పర్యావరణాన్ని పరిరక్షించాలని గ్రామ సర్పంచ్ కు చెపుదాం' అనే కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఈకార్యక్రమాన్ని అంతర్జాతీయ బాలలదినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లాలోని23 గ్రామాల్లో గ్లోబల్ యాక్షన్ మంత్ లో భాగంగా లోకల్ టు గ్లోబల్ ప్రాజెక్టు సౌజన్యంతో ప్రముఖ సా మాజిక స్వచ్ఛంద సేవా సంస్థ హెచ్. ఓ.సి/టిడి హెచ్ డైరెక్టర్ ఆనంద్ బెంజమిన్ ,లోకల్ టు గ్లోబల్ ప్రాజెక్టు రాష్ట్ర కోఆర్డినేటర్ గోడె ప్రసా ద్ సారథ్యంలో నిర్వహించారు పర్యా వరణ పరిరక్షణలో సర్పంచ్ పాత్ర ముఖ్యమైందని భావించి, సమస్యలను పరిష్క రించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.



వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థిని విద్యార్థులు

దు ర్గి మండ లం లోని దుర్గి 1,2, రాజా నగర్, నిదానం పాడు గ్రామాల్లో మాచర్ల నియోజకవర్గ క్లస్టర్ కోఆ ర్డినేటర్ కో ట.యోహాను పిలుపు మేరకు టీ చర్లు ఎన్ శైలజ.వి.వి నాగలక్ష్మి, వి.సుజాత, యువతీ యువకులు, మహిళలు, పురుష లు బాల బాలికలు కలసి సమిష్టి గా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీ య పార్టీ లు పర్యావరణహితా అని మేనిఫె స్టోలో చేర్చాలని, సామాజిక సే వా సంస్థలు ద్వా రా ఈ హక్కు ను అమలు చేసే బాధ్యతను కేం ద్ర ప్రభుత్వం తీసుకోవాలని, కాలుష్య నియం త్రణ చర్యలు చేపట్టాలని, ప్లాస్టిక్ నిషేదిం చటానికి ర్యాలీ లు నిర్వహించి ప్రజలను చైతన్య పర్చాలని, పర్యావరణంపై పాఠ శాలలు, కాలేజీ లలో చర్చ జరగాలని,. సేంద్రీ య ఎరువులనే వాడేలా ప్రభుత్వం రైతు ల ను ప్రోత్సహించాలని, మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని మొదలైన అంశాలను వినతిపత్రలో పేర్కొన్నారు.



రాష్ట్ర జట్టుకు ఎంపికైన లిఫ్టర్లతో పోటీల నిర్వాహకులు

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు రాష్ట్ర జట్టు ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : పవర్ లిఫ్టింగ్, బ్రెంచ్ ప్రెస్ పోటీలకు రాష్ట్ర జట్టుకు క్రీడాకారులను సత్తెనపల్లిలోని పవర్ హౌస్ ఫిట్నెస్‌లో సోమవారం ఎంపిక చేశారు. జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు పల్నాడు జిల్లా నుంచి క్రీడాకారుల ఎంపిక కోసం నిర్వహించిన పోటీల్లో ఎంపికైన వారు నవంబర్ 22 నుంచి 26 వరకు బెంగుళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి పసుపులేటి సురేష్ తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ అండ్ ఉమెన్ ఎక్విప్డ్ 1 అన్ ఎక్విప్డ్ పోటీలు జరుగుతాయిని వెల్లడించారు. ఎంపికలను పల్నాడు జిల్లా అధ్యక్షులు జిమ్ము రాజు, జి.రమేష్, ఎస్.మణిరత్నం, టి.శంకర్, ఎస్‌కె.జానీ, మస్తాన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.సాంబశివరావు, శాంతయ్య పర్యవేక్షించారు.

ఎంపికైన వారు.. : సబ్ జూనియర్ 53 కిలోల విభాగానికి కత్తి కార్తీక్ (గురజాల), 66 కిలోల విభాగానికి ఎస్‌కె కరీం బాషా (సత్తెనపల్లి). జూనియర్ 52 కిలోల విభాగానికి ఎం.అనూష (కారంపూడి), 66 కిలోల విభాగానికి షేక్ మొహిద్దిన్ (సత్తెనపల్లి), సీనియర్ 83 కిలోల విభాగానికి ఎస్‌కె.నజీర్ (సత్తెనపల్లి), 93 కిలోలకు నర్రా అరుణ్ కుమార్ (సత్తెనపల్లి), 105 కిలోల విభాగానికి కత్తి జ్యోతిబాబు (గురజాల) ఎంపికయ్యారు.



రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

రాష్ట్ర ఎన్నికల సంఘానికి కన్నా ఫిర్యాదు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ : ఓటర్ల జాబితా అవకతవకలపై విచారణ జరిపించాలని ఎన్నికల సంఘానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గం ముసాయిదా ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనాను కలిసి బోగస్ ఓట్లను తొలగించాలని విన్నవించారు.

వాహనాల కోసం అధికార పార్టీ బెదిరింపులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో వైసిపి సామాజిక సాధికార యాత్ర సందర్భంగా బస్సులు తరలించే క్రమంలో విద్యా సంస్థలకు శెలవు ప్రకటించడం సరికాదని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకుల ఖండించారు. ఈ మేరకు జిల్లా కార్యదర్శులు కె.సాయి, ఆంజనేయరాజు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. అధికార పార్టీ అనేక చోట్ల ఇలా తమ యాత్రలకు ప్రైవేటు యాజమాన్యాలను బెదిరింపులకు గురిచేయటం, మాట వినని వారిని రవాణా అధికారులు నుండి ఫోన్లు చేయించి ఒత్తిడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. సెలవుల నేపథ్యంలో ఇప్పటికే సిలబస్ పూర్తి కాలేదని, అలాంటి పరిస్థితిలో అధికార పార్టీ తీరుతో మరింత నష్టం జరుగుతోందని విమర్శించారు.

సతమతం అవుతున్నా స్పందించని ప్రభుత్వాలు

- సమస్యల పరిష్కారం కోసం 8 నుండి సమ్మె
- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లీశ్వరి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

అనేక సమస్యలతో సతమతం అవుతున్న అంగన్వాడీ వర్కుర్లు, హెల్పర్లను ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లీశ్వరి విమర్శించారు. స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లో అంగన్వాడీలు సోమవారం చేపట్టిన ధర్నాలో ఆమె మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు దీర్ఘకాలికంగా పోరాడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని, చర్చలకు ఆహ్వానించే ఉద్దేశమూ వాటికి లేకపోయిందని, పోరాడుతున్న వారిపై నిర్బంధం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటీ జెంచాలని ఇప్పటికే పలుమార్లు కిందిస్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించామని, అంగన్వాడీ యూనియన్లతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని గత మార్చిలో శాసన మండలిలో ఐసిడిఎస్ మంత్రి హామీనిచ్చినా నేటికీ నెరవేర్చలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో వచ్చేనెల 8న నిరవధిక సమ్మెకు సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్వాడీ యూనియన్లు నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణలో కంటే రూ.వెయ్యి అదనంగా వేతనాన్ని ఏపీలో అమలు చేస్తామని అంగన్వాడీలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని, కనీసం తెలంగాణలో ఇస్తున్నంతైనా ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. మినీ సెంటర్లన్నింటినీ ప్రధాన సెంటర్లుగా మార్చాలని, వాటిల్లో పని చేసేవారికి ప్రధాన సెంటర్లలో ఇస్తున్న జీతాలనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.ఐదు లక్షలకు పెంచాలని, హెల్పర్ల ప్రమోషన్ నిబంధనలు రూపొందించాలని, ఈ విషయంలో రాజకీయ జ్యోగాన్ని నివారించాలని కోరారు. ప్రమోషన్ వయసు 50 ఏళ్లకు పెంచాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడిల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరి అంగన్వాడీలకూ రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచాలన్నారు. మెడికల్ లీవులు ఇవ్వాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలను పెంచాలని, గ్లాసులను ప్రభుత్వ సరఫరా చేయాలని, పెండింగ్‌లో ఉన్న అద్దె, టిఎ బిల్లులు చెల్లించాలన్నారు. మూడు యాప్ రద్దుచేసి ఒక యాప్‌నే ఉంచాలన్నారు. ధర్నాలో యూనియన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జి.సావిత్రి, కె.రమాదేవి, నాయకులు ఎస్.శారదా, ఆర్.పరిమళ, జి.రాణి, ఎస్.రాధారాణి, సిహెచ్ మల్లీశ్వరి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో భర్తే అసభ్యకర పోస్టులు



అర్జిదార్ల సమస్యలను వింటున్న డీఎస్పీ రవిచంద్ర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం'కు ఆస్తి, కుటుంబ వివాదాలు, ఆర్థిక మోసాలపై అధికంగా ఫిర్యాదులు అందాయని దిశా డీఎస్పీ యు.రవి చంద్ర తెలిపారు. ఈ మేరకు ఆయన అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అర్జిదార్లకు నరసరావుపేటకు చెందిన చెన్న సురేష్ భోజనాన్ని ఏర్పాటు చేశారు.

భర్త నుండి విడాకులకు దరఖాస్తు చేసుకున్న మండల కేంద్రమైన నాదెండ్లకు చెందిన మహిళకు మ్యాట్రిమోనీలో పరిచయమైన ఒంగోలుకు చెందిన బొల్లినేని అజిత్.. తాను కూడా భార్య నుండి విడాకులు తీసుకున్నానని, పెళ్లి చేసుకుందామని ప్రతిపాదించాడని, తెలిసిన న్యాయవాది ఉన్నాడని, త్వరగా విడాకులు ఇప్పిస్తారంటూ దశల వారీగా రూ.25 లక్షలు తీసుకుని మోసం చేశాడని బాధిత మహిళ ఫిర్యాదు చేశారు. దీనిపై నాదెండ్ల, ఒంగోలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు.

భర్తతో స్పర్ధల కారణంగా రెండేళ్లుగా విడిగా ఉంటున్నానని, అయితే నెలరోజుల నుండి తన భర్త సోషల్ మీడియాలో తన గురించి అసభ్యంగా ప్రచారం చేయడం తోపాటు ఇబ్బందికరమైన ఫొటోలు పెడుతున్నారని గురజాల మండలానికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు.

ఎటిఎం కార్డు ఇచ్చినందుకు రూ.1.38 లక్షల మోసం



రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స కోసం నరసరావుపేట ప్రయివేటు హాస్పిటల్‌కు వెళుతున్న క్రమంలో ఆటో డ్రైవర్ కిరణ్‌కు డబ్బులు డ్రా చేయాలని ఎటిఎం కార్డు ఇవ్వగా దశల వారీగా రూ.1.38 లక్షలు కాజేశాడని నకరికల్లు మండలం చల్లగుండ్లకు చెందిన విపరాపట్నం శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. దీనిపై నకరికల్లు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.

డబ్బు తీసుకుని అక్రమ కేసు



తన కుమార్తె వివాహం సందర్భంగా కారు ఏర్పాటు చేయించిన చిట్టిపోలు శేఖర్‌బాబు తర్వాత ఆ కారు కొనుగోలు చేయాలంటూ రూ.6 లక్షలు తీసుకుని గ్రామం నుండి హైదరాబాద్‌కు పరారయ్యాడని, డబ్బులు తిరిగివ్వాలన్నందుకు తనపై అక్రమంగా కేసు పెట్టాడని మాచర్ల బెల్లంకొండవారిపాలేనికి చెందిన బెల్లంకొండ లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశాడు. దీనిపై తాను మాచర్ల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు.

పొలం కాజేయాలని చూస్తున్నారు



తన భర్తకు వారసత్వంగా వచ్చిన ఎకరా పొలాన్ని కాజేయడానికి అధికార పార్టీకి చెందిన సర్పంచ్ సమీప బంధువైన అచ్చంపేట మండలం నిండుజర్లకు చెందిన కుందురు రామాంజనేయులు యత్నిస్తున్నారని అదే గ్రామానికి చెందిన కుందురు గంగమ్మ ఫిర్యాదు చేశారు. తమ పొలంలో అక్రమంగా రోడ్డు పోశారని, అచ్చంపేట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని చెప్పారు. తమ కుటుంబానికి ఆ పొలమే ఆధారమని, దీనిపై గతంలో ఉన్న వివాదాలు కోర్టు ద్వారా పరిష్కారం చేసుకున్నామని, అయినా ఇప్పుడు దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు.

ఆన్‌లైన్‌లో రూ.30 లక్షల మోసం

ఆన్‌లైన్‌లో విమానం టిక్కెట్లు బుక్ చేస్తే కమీషన్ ఇస్తామని చెప్పిన వారు తర్వాత రూ.30 లక్షల వరకు తీసుకొని ఇవ్వడం లేదని, స్కై స్కాన్ వర్కింగ్ డాట్ కాం అనే సంస్థ ప్రతినిధులు తనను మోసం చేశారని నరసరావుపేట పట్టణం కాకతీయ నగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఫిర్యాదు చేశారు.

కార్మికులు, కర్షకుల సమస్యలపై 27, 28 తేదీల్లో మహాధర్నా

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలి వామపక్షాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని కన్నెగంటి హనుమంతు భవనం ప్రజాశక్తి నగర్‌లో కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల రద్దు చేశారని చెప్పారు. రైతులకు నష్టం చేసే నల్ల



కరపత్రాన్ని విడుదల చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

చట్టాలను తీసుకొస్తే రైతులు వాటిని తిప్పికొట్టారని గుర్తు చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల రుణాలను రద్దు చేయాలని కోరారు. నూతన విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆపాలని కోరారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులతోపాటు రుణాలను షరతులేమీ లేకుండా ఇవ్వాలన్నారు. కార్మికులు, స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్) నాయకులు నీలాద్రి రాంబాబు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలని, పట్టణ ప్రాంతంలోనూ ఈ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని, విద్యుత్, బస్సు చార్జీలను తగ్గించాలని కోరారు. ఈ అంశాలపైనే మహాధర్నా చేపట్టామని, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు టి.శ్రీనివాసరావు, ఎస్.వెంకటకృష్ణ, బి.కొండలు, ఎం.జయరాజు, ఎలగాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాతృమరణాల నివారణకు మెరుగైన వైద్యసేవలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలోమాతృ మరణాల నివారణకు గర్భిణులు ముఖ్యంగా రక్తహీనత ఉన్న గర్భిణీల ఆరోగ్యంపై సంబంధిత ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో గత జూన్ నుండి అక్టోబర్ వరకు తెనాలి, గుంటూరు, మేడికొండూరు, పొన్నూరు ప్రాధ మిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో చోటు చేసుకున్న 6 మాతృ మరణాలపై సంబంధిత వైద్య అధికారులతో, బాధితుల బంధువులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకొని వైద్య అధికారులతో పూర్తిస్థాయిలో సమీక్షించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరా వృతం కాకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు ప్రసవాల కోసం వెళ్ళినప్పుడు వారు నివసించే ప్రాంతంలోని వైద్యాధి కారులు అక్కడున్న వైద్యాధికారులకు సమాచారం అందించడంతో పాటు వారు రెగ్యులర్‌గా అక్కడ వైద్య సేవలు పొందేలా సమన్వయం చేసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రావణబాబు, డిసిహెచ్ఎస్ సుబ్రమణ్యారాజు , ఐసిడిఎస్ పీడి ఉమాదేవి, డిప్యూటీ డియం అండ్ హెచ్ డాక్టర్ అన్నపూర్ణ, మాత మరణాల కమిటీ మెంబర్ రాధిక రాయుడు, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, డిఐఓ డా.కే.వి.సుబ్బరాజు, ప్రొఫెసర్ ఓబిజి హెచ్‌ఓడి డాక్టర్ వి.అనైనా , జిజిహెచ్ వైద్యులు డాక్టర్ సుష్మిత, డాక్టర్ ప్రదీప్‌రెడ్డి, డిపిహెచ్ఎన్ఓ కే. శాంత కుమారి, పాల్గొన్నారు.

రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు

నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో సుమారు రూ.30 కోట్ల రూపాయలతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించటానికి జిఎంసి స్థాయి సంఘం ఆమోదం తెలిపింది. సోమ వారం మేయర్ కావటి మనోహర్‌నాయుడు అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ డివిజన్లలో ప్రజా ప్రతినిధులు ప్రతిపాదించిన 86 అంశాలకు సంబంధించిన అంచనాలకు స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో కుల మత పార్టీలకతీతంగా ప్రధానంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పేదలు అధికంగా నివశించే ప్రాంతాల్లో వారు వివిధ కార్యక్రమాలు చేసుకోవడానికి పెద్ద ఫంక్షన్ హాల్స్‌కి వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి ప్రాంతాల్లో నగరపాలక సంస్థ తరుపున కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేపట్టటానికి స్థాయి సంఘం ఆమోదం తెలిపిందన్నారు. సదరు సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు సంకురి శ్రీనివాసరావు, కాంద్రుకుంట గురవయ్య, మల్లెబోయిన శ్రీవల్లి, పాపతోటి అంబేద్కర్, శ్యామల వెంకటరమణా దేవి, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డిప్యూటి కమిషనర్లు బి. శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, శ్రీనివాసరావు, యస్.ఈ భాస్కర్, సి.పి ప్రదీప్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజయవాడలో 27, 28న ధర్నా

జయప్రదం చేయాలని నాయకుల విస్తృత ప్రచారం



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న జొన్నా శివశంకర్ తదితరులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

కార్మిక కర్షక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో ధర్నా జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ కోరారు. సోమవారం దుగ్గిరాల ప్రజాసంఘాల కార్యాలయంలో బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం జొన్నా శివశంకర్ మాట్లాడుతు రైతుల ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలని, అందుక స్వామినాథన్ కమిటీ సూచించిన సిఫార్సులను అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో రైతులు నిర్వహించే 36గంటల ధర్నాకు అధిక సంఖ్యలో రైతాంగం పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి బాలరాజు, వై బ్రహ్మేశ్వరరావు, బి అమ్మిరెడ్డి, జి యోహోను తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి



ప్రజాశక్తి - ఫిరంగిపురం

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని,గ్రాడ్యూటీ అమలు చేయాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి నిరవధికంగా జరిగే సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఫిరంగిపురం సిడిపిఓ ప్రసూన కి ఫిరంగిపురం ప్రాజెక్ట్ అంగన్వాడి నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు కె. విజయ కుమారి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఆరు సంవత్సరములు లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు హెల్పర్లు అనేక సేవలు అందిస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వడం లేదు. రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు డీజిల్ పెట్రోల్ గ్యాస్ అన్ని ధరలు పెరుగుతున్నప్పటికీ వేతనాలు మాత్రం పెరగలేదు అంగన్వాడి వర్కర్లకు మినీ వర్కర్లకు హెల్పర్లకు ప్రస్తుతము ఇస్తున్న ఈ వేతనాలతో జీవనం గడపటం చాలా కష్టంగా ఉందని,. అంతేకాకుండా ఇచ్చే జీతాలు కూడాను సకాలంలో చెల్లించక అంగన్వాడీ వర్కర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ు. అంగన్వాడీ సెంటర్లకు వివిధ రకాల యాప్‌ల ద్వారా నమోదు చేయాల్సినవి ఉన్నాయని అయితే ఫోన్లు పనిచేయడం లేదు ఏ ట్రైనింగ్ ఇవ్వటం లేదు మారుమూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్ ఉండక పోవడంతో అంగన్వాడి వర్కర్లు మానసికంగా వత్తిడికి గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం డిమాండ్స్ ను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో స్వరూప రాణి, పాకనాటి రజిని, శ్రీలక్ష్మి, నవనీత, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

26న రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 26వ తేదీ కుంచనపల్లి అరవింద హైస్కూల్లో జరుగుతాయని రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ కె.అరవింద కుమార్ తెలిపారు. ఆదివారం జరిగే ఈ ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. రాష్ట్ర అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

బాలోత్సవాన్ని జయప్రదం చేయండి

150 పాఠశాలలకు బ్రోచర్లు పంపిణీ



బ్రోచర్ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-తాడేపల్లి

డిసెంబర్ 19, 20 తేదీల్లో మంగళగిరి సమీపంలోని డాన్‌బాస్కో హైస్కూల్లో జరుగుతున్న మంగళగిరి తాడేపల్లి బాలోత్సవాన్ని రెండో పిల్లల పండుగను విజయవంతం చేయాలని బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, నిర్వాహకులు ఎస్‌కె బాజీసైదా, వై.బాలకృష్ణ, రియాజ్ బాష, రాజు మాస్టర్, జె.శేషయ్య, బిట్రా రామారావు, అంబేద్కర్, జ్యోతిపాల్, సింహాద్రి సుమ, ఇ.వెంకటేష్ కోరారు. తాడేపల్లి పట్టణం, రూరల్, మంగళగిరి పట్టణం, రూరల్, దుగ్గిరాల, తుళ్లూరు, రాజధాని గ్రామాల్లో ఎనిమిది టీమ్‌లుగా ఏర్పడి బ్రోచర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల నుంచి పెద్దఎత్తున స్పందన వ్యక్తమైంది. బాలోత్సవంలో తప్పనిసరిగా తమ పాఠశాల నుంచి పిల్లలను వివిధ రకాల ఈవెంట్లలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి బాలోత్స వాలు నిర్వహి స్తున్నట్లు చెప్పారు. బాలల ప్రతిభా పాటవాలు, శక్తి యుక్తులు పెద్దఎత్తున పెరుగుతున్న సంగతిని గుర్తించాల్సిన అవసరముందన్నారు. పుస్తకాలతో కుస్తీ పాఠాల బట్టి హోం వర్కు బడిపిల్లల జీవితంగా మారిపోయిందని తెలిపారు. ఈ ఉరుకుల పరుగుల ప్రపంచంలో మానవ సంబంధాలు బలహీనపడటంతో పాటు పిల్లలకు ఆటలు పాటలు తగ్గిపోయాయని చెప్పారు. బాలోత్సవం ద్వారా బాలల్లో దాగి ఉన్న శక్తియుక్తులను వెలికితీయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రెండు రోజుల పాట జరిగే బాలోత్సవానికి సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని తెలిపారు.



కెఎల్‌యులో జాతీయ స్థాయి అధ్యాపకుల సదస్సు

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఆదివారం రాష్ట్ర స్థాయి అద్యాపకుల సదస్సు నిర్వహించినట్లు సదస్సు నిర్వాహకులు డాక్టర్ ఎస్.అరుణ్ మేత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు కు ఎఐసిటిఇ ఆర్థిక సహకారం అందించారని తెలిపారు. సదస్సు కు రెండు తెలుగు రాష్ట్రాలలోని ఆయా విద్యా సంస్థల నుండి అద్యాపకుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సుకు కారైకుడి (సిఎస్ఐఆర్) నుండి ప్రముఖ శాస్త్ర వేత్త డాక్టర్ ఎం. సతీష్, వరంగల్ ఎన్ ఐటి నుండి డాక్టర్ రాకేష్ కుమార్, డాక్టర్ కె. తంగరాజు, రూర్కే ఐఐటి నుండి డాక్టర్ కౌశిక్ పరిదా , హైదరాబాద్ నానోసోల్ నుండి డాక్టర్ ఎం. శంకర్ రావు ఎండి, ఎఫ్ ట్రానిక్స్ సిఇఒ రామకృష్ణ దాసరి, కడప యోగి వేమన విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ ఎంవి.శంకర్ లు ముఖ్య వక్తలు గా హాజరయి ప్రసంగించారు.



సమాశంలో మాట్లాడుతున్న చాంద్‌బాషా

ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం ప్రాధాన్యత అంశంగా తీసుకొని వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా కోరారు. సోమవారం నగరం పాలెంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరములుగా సరెండర్ లీవు బిల్లులు, ఆరు నెలలుగా జిపిఎఫ్ బిల్లులు, మెడికల్ రియంబర్స్‌మెంం బిల్లులు, ఎపిజిఎల్ఐ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటన్నిటినీ త్వరగా చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు కూడా వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం నుండి ఉద్యోగులకు రకరకాల బిల్లులు పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉండటం వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి కరిముల్లాషాఖాదిరి, జిల్లా సంయుక్త కార్యదర్శి సాయి అభిజిత్ , సయ్యద్ జాకిర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

అధునాతన సౌకర్యాలతో కుంచనపల్లిలో ఎల్ఎం విల్లాస్

శంకుస్థాపనలో తెన్నేటి మహేష్‌రెడ్డి



మాట్లాడుతున్న తెన్నేటి మహేష్ రెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధి లోని కుంచనపల్లి జాతీయ రహదారికి సమీపంలో ఎల్ ఎం కన్స్ట్రక్షన్స్ పేరుతో నిర్మాణం అయ్యే, విల్లాస్ భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. మునుగొల్ల ప్రణీత్ రెడ్డి, తెన్నేటి మహేష్ రెడ్డి సంయుక్తంగా నిర్మాణం చేపడుతున్న విల్లాస్ భూమి పూజ కార్యక్రమానికి గ్రామంలోని పలువురు రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు, బిల్డర్స్‌హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ ఎం కన్స్ట్రక్షన్స్ యాజమానులలో ఒకరైన తెన్నేటి మహేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలోనే అత్యంత అధునాతనంగా 40 అడుగుల రోడ్లు, స్విమ్మింగ్ పూల్స్, పార్క్ తదితర సకల సౌకర్యాలతో, నాణ్యతగల విల్లాస్ నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎల్ ఎం కన్స్ట్రక్షన్స్ భాగస్వామి మునుగోళ్ళ ప్రణీత్ రెడ్డి, దొంతి రెడ్డి తిరుమలరెడ్డి, టి రాఘవరెడ్డి, గొర్ల సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చాగంటి బాపిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

తోడు దొంగలు మళ్లీ దోచుకునేందుకు సిద్ధం

- సామాజిక సాధికారయాత్రలో ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు
- పేదరిక నిర్మూ లన కోసం సిఎం జగన్ కృషి





మాట్లాడుతున్న కారుమూరి నాగేశ్వరరావు, సాధికారిక యాత్రలో పాల్గొన్న ఎంపిలు, ఎమ్మెల్యే తదితరులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో సోమవారం సామాజిక సాధికార యాత్ర జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి నేతృత్వంలో కొనసాగింది. యాత్రలో మం త్రులు మేరుగ నాగార్జున, ఆది మూలపు సురేష్, కారుమూరి నాగేశ్వర రావు, ఎంపి శ్రీకష్ణదేవరాయలు, ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, ఇతర నాయకులు పాల్గొ న్నారు. నరస రావుపేట పట్టణంలో జరిగిన భారీ బహి రంగ సభలో మంత్రులు, ఇతర నాయ కులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందించాలని, పేదరిక నిర్మూ లన కోసం సిఎం జగన్ కృషి చేస్తున్నారని కొనియాడారు. చంద్రబాబు తన హయాంలో దోచుకో, దాచుకో, పంచుకో, తినుకో అనే నినాదంతో జైలుకు వెళ్లారని విమర్శించారు. తోడు దొంగలు అందరూ కలిసి మరోసారి దోచుకోవ డానికి సిద్ధం అయ్యారని ఆరోపించారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ వైసిపి హయాంలో పేదలకు, దళితులకు ఎంతో మేలు జరిగిందని, బీసీలు తల ఎత్తుకుని తిరుగుతున్నారని, మైనార్టీలు సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లా డుతూ వైసిపి మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక సాధికారత సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టే వ్యక్తి చంద్రబాబు అని, కోట్ల రూపాయలు పెట్టి బెయిల్ తెచ్చుకున్నా రని ఆరోపించారు. ఇంగ్లీష్ మీడియంలో పేదలు చదువుకోవడం పవన్ కల్యాణ్‌కు ఇష్టం లేదని, అతనిది పెత్తందారుల భావ జాలమని విమర్శించారు. 2014లో చంద్రబాబు 500 వందలకు పైగా హామీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయలేదని అన్నారు. నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ఇవాళ ప్రజల ముందుకు రావడం గర్వంగా ఉందన్నారు. జిల్లాలో వరికపూడిశెల ఎత్తిపోతల పథకం, రూ.3 వేల కోట్లతో రహదారుల నిర్మాణం, గురజాలకు వైద్య కళాశాల, 3 కేంద్రీయ విద్యాలయాలను తీసుకొచ్చామని తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు తన హయాం లో పదవులను ఉన్నత వర్గాల వారికి అమ్ముకున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాల కింద డీబీటీ ద్వారా రూ 560 కోట్లను నియోజక వర్గ ప్రజలు పొందారన్నారు. దీంతోపాటు నాన్ డిబిటి ద్వారా మరో రూ.280 కోట్ల లబ్ది పొందరన్నారు. త్వరలో నరసరావుపేటలో కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రొంపిచర్లలో కేంద్రీయ విద్యాలయానికి, చిలకలూరిపేట, నరసరావుపేట బైపాస్ నిర్మాణానికి అనుమతులు వచ్చాయని చెప్పారు. కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం తీసుకొచ్చి టాప్ 100 యూనివర్సిటీల్లో చదివే పిల్లలకు రూ. కోటి వరకు స్కాలర్ షిప్ ఇస్తున్నారన్నారు.

ఎంపి విజయసాయిరెడ్డి ముఖాముఖి

ఏ1 కన్వెన్షన్ లో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో ఎంపీ , వైసిపి దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ముఖాముఖి నిర్వహించారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణ చేపట్టి, ప్రజలు మరింత మెరుగైన వైద్యం అందిస్తున్నారని అన్నారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా నరసరావుపేటలో వైద్యులతో నిర్వహించిన ప్రత్యేక సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వైద్యులకు అధిక ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. వైసిపి లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇలా 15 మంది వైద్యులు ఎమ్మెల్యేలుగా ఉన్నారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత విస్తరించి, ఆరోగ్యశ్రీ పరిధిలోని జబ్బులు, నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్యను సీఎం జగన్ మరింతగా పెంచారన్నారు. పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సమావేశం నిర్వహించారు.అనంతరం నరసరావుపేట పల్నాడు బస్టాండ్ వద్ద నిర్వహించిన బహిరంగ సభ వరకు కొనసాగిన బస్సు యాత్ర లో పాల్గొని, ఇతర ప్రముఖులతో కలిసి బహిరంగ సభలో పాల్గొన్నారు. బస్సు యాత్రలో మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జంగా కష్ణమూర్తి,మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని 'జగనన్నకు చెబుదాం" ద్వారా పరిష్కారం చూపేందుకు కషి చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సూచించారు. పల్నాడు కలెక్టరేట్ లోని డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ స్పందన సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంపై ప్రజలనుంచి వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. సచివాలయ సిబ్బందిని ఓటర్ లిస్టు తయారీ అంశంపై సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్జీదారులు ఇచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల ఉద్యోగులు వెంటనే పరిష్కార మార్గం చూపించాలని సూచించారు.భూమి, ఇతర ఆస్థి తగాదాలకు సంబంధించిన 160 అర్జీదారులను అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు వాటిని అందజేసి పరిష్కరించాలని సూచించారు. అన్నదానం ఏర్పాటు చేసిన పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ వినాయకం, పులిచింతల ప్రాజెక్టు ప్రత్యేక అధికారి వసంత బాబు హాజరయ్యారు.

ప్రభుత్వం భూమిచ్చినా ఉపయోగం లేదు



భూమి లేని నిరుపేదలమైన తమకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం ఒక ఎకరా భూమిని కొనుగోలు చేసి 2011 లో పట్టా ఇచ్చిందని, అయితే, దీని యజమాని పొలంలోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నాడని గుర జాల మండలం మాడుగుల గ్రామానికి చెందిన పేరుపోగు రాజారామ్, జోష్న దంపతులు ఫిర్యాదు చేశారు. రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేదని, విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

కోడలు గెంటేసింది



తన కుమారుడు చనిపోయాడని వృద్ధాప్యంలో ఉన్న తనను కోడలు పట్టించుకోకపోగా ఇంటిని ఆక్రమించిదని, ఆ ఇంట్లో తనను ఉండనీయడం లేదని మాచర్ల 14వ వార్డుకు చెందిన నట్టువ లక్ష్మీనరసమ్మ ఫిర్యాదు చేశారు.ప్రస్తుతం కుమార్తె వద్ద ఆశ్రయం పొందుతున్నానని, తనకు న్యాయం చేయాలని ఇంటిని తనకు స్వాధీన పరచాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.



రీ సర్వేలో తక్కువగా పొలాల విస్తీర్ణం

రీ సర్వేలో చాలామంది రైతుల పొలాల విస్తీర్ణం రికార్డు పరంగా చూస్తే తక్కువగా ఉం దని, దీనిపై బాధితులు భూములు రికార్డు ఆధారంగా సరైన విస్తీర్ణం కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసు కున్నప్పటికి ఇంతవరకూ ఎలాంటి చర్యలు లేవని పిడిఎం నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పల్నాడు జిల్లాలో అనేక గ్రామాల్లో ఇటువంటి పరిస్థితి నెలకొందని దీనిపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి రికార్డు పరంగా భూమి చూపి హద్దులు వేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పిడిఎం నాయకులు జి రామకృష్ణ,నల్లపాటి రామారావు, వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఈనెల 27,28 తేదీలలో విజయవాడలో జరిగే మహా ధర్నాలో కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పల్నాడు భావన ఇతర నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక పుతుంబాక భవన్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి షేక్ సైదులు అధ్యక్షత వహించారు. సిలార్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం 2014 జీవో తీసుకువచ్చి రద్దు చేసిందని ఈ జీవోను వెంటనే రద్దుచేసి సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంక్షేమ బోర్డులో పొందుపరిచిన 12 రకాల సంక్షేమ పథకాలను కార్మికులకు వెంటనే అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పల్నాడు జిల్లాలో ఆరు కోట్ల రూపాయలకు సంబంధించిన పెండింగ్ క్లైములను వెంటనే పరిష్కరించి సంబంధిత కార్మికులకు ఆ డబ్బులు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి సాల్మన్‌రాజు, కమిటీ సభ్యులు చంద్రయ్య, పెదాల వాసు, పెదాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి- క్రోసూరు

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు శాఖా గ్రంథాలయంలో సోమవారం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వై.వీరం జమ్మ ,మండల అభివృద్ధి అధికారి ఎం.మహేష్ బాబు మాట్లాడారు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం బాలల హక్కుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది.

ప్రజాశక్తి - నరసరావుపేట

స్థానిక శ్రీ సుబ్బరాయ,నారాయణ కళాశాల గ్రంధాలయంలో అరుదైన పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో మహాత్మాగాంధీ జీవిత చరిత్ర పై ఫోటో ప్రదర్శన, 111 మంది సాహితీ మూర్తుల ముఖ చిత్రాలు, వారి రచనలకు సంబంధిం చిన చిత్రాలను ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-మాచర్ల


చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ముఖ్యమని ప్రముఖ రచయిత పావులూరి సతీష్‌బాబు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో 56వ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా రచయితలను సన్మానించారు.

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని సంతగుడిపాడు శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రధానో పాధ్యాయులు పి.ఎల్. బాల శౌరి, ప్రముఖ కవి ఎ.సుబ్బారావు పాల్గొని మాట్లాడారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు జరిగిన వివిధ రకాల పోటీలలో గెలు పొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.



బెజగం రవికుమార్‌కు జాతీయ సేవ పురస్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి కి చెందిన రంగస్థలం నటుడు బెజగం రవికుమార్ కు జాతీయ సేవా పురస్కారం, జాతీయ పౌరాణిక నటశేఖర పురస్కారాలు లభించాయి. ఈ మేరకు గ్రేస్ ఫౌండేషన్,లిటిల్ ఛాంప్స్ అకాడమీ అఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం జూనియర్,డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందిన అనగా సాహిత్యం, కళలు, సంఘ సేవ, బోధన, బాలలకు భారత నాట్యం లో వారికీ జాతీయ సేవ పురస్కారాలను, ప్రధానం చేశారు.

టిడిపి, జనసేన నేతలను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో విజయపురిసౌత్ లోని సోమవారం టీడీపీ,జనసేన నేతలు బాణసంచా కాల్చేందుకు సిద్ధం కావడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీనితో మరొక ప్రదేశంలో టీడీపీ, జనసేన నేతలు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.స్థానిక అంబేద్కర్ సెంటర్ కు టీడీపీ,జనసేన శ్రేణులు భారీగా తరలివచ్చి చంద్రబాబు కు మద్దతుగా నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబు ను ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గం అన్నారు.

పిల్లల్లో న్యూమోనియాపై విస్తృత అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో విద్య, వైద్యారోగ్య శాఖలలో కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఎంఈవోలు, మెడికల్ ఆఫీసర్లు, సీడీపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐదు నుండి 18 ఏళ్లలోపు పిల్లందరూ విద్యా సంస్థల్లో ఉండేలా చూడాలని, రక్తహీనత ఉన్న గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. వైయస్సార్. కంటి వెలుగు క్రింద జిల్లాలో 38 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించగా సుమారు 25 వేల మందికి కళ్ళజోళు అందించడం జరిగిందని, 2,651 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి రిఫరల్ ఆసుపత్రులలో చేర్పించి శస్త్ర చికిత్సకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 212 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో ప్రతి రోజు నీటి పరీక్షలు చేపట్టాలని, అదే విధంగా క్లోరినేషన్ చేయాలన్నారు. పిల్లల్లో న్యుమోనియా వల్ల సంభవించే రోగాలపై అవగహన నిమిత్తం రూపొందించిన ప్రచార పోస్టర్‌ను కలెక్టర్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. భారత ప్రభుత్వం 0–5 సంల చంటి బిడ్డలలో న్యుమోనియా వల్ల సంభవించు మరణాల నివారణకు ప్రపంచ న్యుమోనియా దినోత్సవం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని పీహెచ్సీ , యూపీహెచ్‌సీ వైద్యాధికారులు తమ సిబ్బందికి తెలియపరచి చంటి బిడ్డలకు మూడు డోసులు పీసీవీ వాక్సిన్ (6 వారాలు ,14 వారాలు మరియు తొమ్మిదవ నెల బూస్టర్ డోస్) తప్పక ఇప్పించాలన్నారు. సమావేశంలో డిఇఒ పి.శైలజ, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణబాబు తదితరులు పాల్గొన్నారు.


న్యూమోనియాపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

విద్యార్థులకు మంచి స్నేహితుడు గ్రంథాలయం : ఎంఇఒ

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యార్థినీ విద్యార్థులకు దగ్గరలో ఉన్న గ్రంథాలయే మంచి స్నేహితుడని తాడేపల్లి ఎంఇఒ డి.నాగేశ్వరరావు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం డిజిటల్ లైబ్రరీ, చదువంటే మాకిష్టం అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ కందుకూరి చెప్పినట్లు చిరిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం కొనుక్కో అనే సూక్తిని నేడు మరింత అమలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. టివిలు ఇతర మాధ్యమాలు వచ్చిన తరువాత బుక్ రీడింగ్ తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. చరిత్ర తెలుసుకోవాలంటే పుస్తకానికి మించిన నేస్తం లేదని చెప్పారు. విద్యార్థులందరూ గ్రంథాలయానికి వచ్చి మంచి పుస్తకాలను ఎంచుకుని పుస్తక పఠనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్‌కె నాగూర్‌బాష, ఉపాధ్యాయులు లక్ష్మీపద్మావతి, ఎం.వెంకటసుబ్బమ్మ, రహనత్‌బేగం, నాగరాజు, హనుమంతరావు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న మెప్మా మిషన్ డైరెక్టర్ వి.విజయలక్ష్మి

మెప్మా మహిళలకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సుస్థిర జీవనోపాధి కల్పించడమే సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యమని, పట్టణ సమాఖ్యలు ఎంపిక చేసిన సంఘ సభ్యులకు సూక్ష్మ పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో భాగంగా నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాలను సోమవారం స్థానిక కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పట్టణాలలో ని స్వయం సహాయక సంఘాల నుండి ప్రతి పట్టణం నుండి స్వయంచాలక ఉపాధిని ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి కలిగిన ఒక సభ్యురాలిని పట్టణ సమాఖ్యకు ఒకరి చొప్పున ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో పట్టణ ప్రగతి యూనిట్లు అనే పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అ మహిళలకు కంప్యూటింగ్ పైన ఎంబ్రాయిడరీ పని, పేపర్ విస్తళ్లు, గుడ్డ సంచులు వాటిపై న అచ్చు వేయడం, ఆర్టిఫిషియల్ నగల తయారీ, కర్పూరం, దీపం వత్తులు, సాంబ్రాణి, కారం, మసాల పొడుల తయారీ పైన ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మెప్మా ఎస్ ఎమ్సి లలితశ్రీ , ఎఒ రామాంజనేయులు, ఎస్.ఎమ్సి శ్రీనివాస్, కెఎల్ యు వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రసాదాలు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ నేరెళ్ల లక్ష్మీ రాధిక హాజరై ప్రసాదాలు పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భగీరథ ట్రస్ట్ శివాలయంలో జరిగే ఉత్సవాలు, పర్వదినాలలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ వంటి ధార్మిక కార్యక్రమాల్లో ముందు ఉండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, ట్రస్ట్ ప్రతినిధులు కగ్గా శ్రీనివాసరావు, రెడ్డి రాఘవ, రంగారావు, ఆరెకటిక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కె.శివరాంబాబాజి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-తెనాలి

ఈనెల 14 నుంచి నిర్వహించిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లాలో సోమవారంతో ముగిశాయి. తెనాలి నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ కె రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేసిన ముగింపు సభలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, టి ఎస్ ఆర్ ఎమ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డివిఆర్ ప్రసాద్ పాల్గొని వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రచయిత నూతలపాటి నాగేశ్వరరావు, సమతా రావు, జగన్నాథాచార్యులు, పిరాట్ల జయలక్ష్మి, విజయశ్రీ పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా అతిథులను కూడా సత్కరించారు. రూరల్ గ్రామం సంగం జాగర్లమూడి శాఖా గ్రంథాలయంలో లైబ్రరియన్ జె వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వారోత్సవాల ముగింపు సభకు గ్రంథాలయ శాఖ ఉపసంచాలకులు పీర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


తెనాలిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి శాఖా గ్రంథాలయం నందు జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎమ్ ఆర్ ప్రసన్నకుమార్, అమరావతి గ్రంథాలయ అధికారి ఎస్ సుధా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులకు గ్రంథాలయాల యొక్క ప్రాముఖ్యతను మరియు వాటి ఉపయోగం నిజజీవితంలో ఏ విధంగా ఉంటుందో తెలిపారు.అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డి పి ఎల్ సిబ్బంది, గ్రంథాలయ అధికారి ఎన్ ఆరోగ్యం, ఎస్ కే గఫూర్, వి దాస్, సిబ్బంది డి.ఎస్.కె శర్మ, నాగ కుమారి, నసీమా, సుమతి, నవీన్, వంశీ ,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : విద్యార్థి దశ నుండి గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు వార్తాపత్రికలు చదివినట్లయితే విజ్ఞానవంతులు అవుతారని ఎం ఈ ఓ 2 కె లక్ష్మీనారాయణ అన్నారు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. .బాలికల హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని ఎస్ శోభా దేవి మాట్లాడుతూ ఎవరైతే బాగా చదువుతారో భవిష్యత్తులో వారే గొప్పరవుతారన్నారు. అనంతరం వ్యాస రచన వకత్వ తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలనీ, విద్యార్థులు చిన్నతనం నుంచే వాటిని వినియోగించుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తహశీల్దార్ కె కల్యాణి అన్నారు. తుళ్లూరులో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు

ప్రజాశక్తి - తాడికొండ: తాడికొండ శాఖా గ్రంథాలయం,మహిళా గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా ఎస్ వి వి హై స్కూల్ హెడ్ మాస్టర్ పెరికల దేవరాజు నార్త్ స్కూల్ హెచ్ఎం నూతక్కి ప్రమీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14 నుండి 20వ తేదీ వరకు జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కర రావు, కందుల గోపాల్ రావు, జొన్నల సుబ్బారెడ్డి దనేకుల నాగేశ్వరరావు నూతి అప్పారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని పాత పొన్నూరు శాఖా గ్రంథాలయం లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సీ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ ప్రసంగించారు. ఉపాధ్యాయులు బాల సుందరి, తిరుపతమ్మ, షేక్ నాజల, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు.

ప్రజాశక్తి చేబ్రోలు : శాఖా గ్రంథాలయం వేజెండ్లలో గ్రంథాలయాధికారి డి శివ నాగేశ్వరావు ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని మేడికొండూరు మండల జడ్పిటిసి సభ్యులు కందులు సిద్దయ్య అన్నారు. మేడికొండూరు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజేతగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిని పి.సుధారాణి,వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మేడికొండూరులో


తాడికొండలో


తుళ్లూరులో

'మాదక ద్రవ్యాల వ్యసనం - కుటుంబంపై ప్రభావం' అంశంపై పోటీలు

ప్రజాశక్తి-మంగళగిరి



నవజీవన్ బాల భవన్ ఆద్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా మంగళగిరి లోని చింతక్రింది కనకయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు 'మాదక ద్రవ్యాల వ్యసనం – కుటుంబం లో ప్రభావం ' అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బి రమేష్ మాట్లాడుతూ యువత అంటే అందరికి ఆదర్శంగా నిలవాలి అని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటడాలి అని, సమాజంలో గొప్పగా కీర్తి ప్రతిష్టలు తెచ్చుకోవాలి అన్నారు. స్వశక్తితో మంచి ఆలోచనలతో అడుగులు వేస్తూ విజయాలు సొంతం చేసుకొని, అటు కుటుంబాన్ని, సమాజ అభివృద్ధికి పాటుపడాలని, అన్నారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం శ్రీలత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : బాలల హక్కులదినోత్సవాన్ని సామాజిక విజ్ఞాన కళాశాల లాం ఆధ్వర్యంలో నిడుముక్కల గ్రామమంలో నిర్వహించారు. గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులకు బాలల హక్కుల ప్రాము ఖ్యత గురించి, అంతర్జాతీయ బాలల దినోత్సవం ప్రాముఖ్యత గురించి ప్రొఫెసర్ డాక్టర్ బిల్కిస్ వివరించారు. హైస్కూల్ విద్యార్థులు మరియు సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల బోధనా సిబ్బంది డాక్టర్ ప్రశాంతి, డాక్టర అమృత తదితరులు పాల్గొన్నారు.



పథకాల వివరాల ప్రదర్శనలో చైర్పర్సన్, కమిషనర్

నగదు బదిలీ పథకాలపై సచివాలయాల్లో ప్రదర్శన

ప్రజాశక్తి తెనాలి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు నేరుగా లబ్ధి పొందుతున్న వారి వివరాలను సచివాలయాల వద్ద ప్రదర్శించటం పారదర్శకత కోసమేనని చైర్పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. పట్టణంలోని 14వ వార్డు చినరావూరు తోట 1, 17వ వార్డు చివాలయాలవద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం జస్వంత్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలు నేరుగా లబ్ధి పొందుతున్న 25 పథకాలు, నాలుగు నగదు రహిత పథకాలు, మరో నాలుగు ప్రాధాన్యత కలిగిన పథకాలలో లబ్ధి పొందుతున్న వారి వివరాలను సచివాలయాలలో ప్రదర్శి స్తున్నట్లు చెప్పారు. అత్యంత పారదర్శకంగా ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తుందన్నారు. 17వ సచివాలయం పరిధిలో రూ.17.13 కోట్లు సంక్షేమ పథకాలకు వెచ్చించినట్లు చెప్పారు. కమిషనర్ ఎం జస్వంత్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు వివరించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు ఎం శేషగిరి రావు, వార్డ్ కౌన్సిలర్ డి వీర వసంతరావు, నాయకులు టి రమేష్, శ్రీనివాసరావు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్పందనకు నాలుగు అర్జీలు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనకు నాలుగు అర్జీలు వచ్చినట్లు మండల తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ తెలిపారు. అడంగల్ 1 బి– 2, రైస్ కార్డు –1, నివేశా స్థలాలలో వ్యర్థాలను తొలగించమని అందినట్లు తెలిపారు. సమస్యలను ఆయా శాఖలకు పంపి త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలోఎంఈఓ రుద్రపాటి శోభాచంద్, ఎన్ ఈ ఓ 2 శ్రీనివాస్ రెడ్డి,ఏవో డేగల వెంకటరామయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

బాల కార్మిక రహిత జిల్లాగా పల్నాడు

23 నుండి డిసెంబర్ 20 వరకు స్పెషల్ డ్రైవ్ : జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



పల్నాడు జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా మార్చేందుకు తమ వంతు సహకారమందించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సంబంధిత అధికారులను కోరారు. సోమవారం స్థానిక నరసరావు పేట కలెక్టర్ కార్యాలయ ములోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో కార్మిక శాఖ ఆద్వర్యములో జిల్లా టాస్క్ ఫోర్సు టీం తో సమావేశం నిర్వహింహారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మికుల మరియు కిశోర బాలల సంరక్షణ, మరియు పునరావాసానికై ఈ నెల 23 నుండి డిశంబర్-20 వరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ ను విజయవంతం చేయాలన్నారు. బాల కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలన్నారు. గుర్తించిన వారి వివరాలు సేకరించి బాల కార్మికులకు అవసరమైన పనులు చదువు, ఆర్ధిక, కిశోర బాలలకు అవరమైన పునరావాసం వంటివి ఆయా శాఖలు చేపట్టాలన్నారు. ఎంత చేసినప్పటికీ వారి అలవాట్లు మాన్పడం కష్టమని, దానికి కొంత సమయం పడుతుందని ఆయన అన్నారు. రానున్న శుక్రవారం నిర్వహించే మండలలో ప్రత్యేక అధికారుల పర్యటనలో బాల కార్మికులను గుర్తించి వారికి అవరసమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల మాచర్లలో నిర్వహించిన ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరగడానికి కృషి చేసిన అధికారులను అభినందించారు. అనంతరం బాలల భద్రత మన అందరి బాధ్యత, పిల్లల బాల్యాన్ని కాపాడుదాం గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమములో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా ఇన్‌ఛార్జి అధికారి, అసిస్టెంట్ కమిషనర్ ధనలక్ష్మి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



జాతీయ సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విసి తదితరులు

'మహాత్మా జ్యోతిరావుపూలే భావజాలం - సామాజిక ఆచరణ' అంశంపై

వర్సిటీలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

భారతదేశంలో నిజమైన సమగ్ర అభివృద్ధి దిశగా 'మహాత్మా జ్యోతిరావు పూలే భావజాలం మరియు సామాజిక ఆచరణ యొక్క ఔచిత్యము' ఆనే అంశంపై జనవరి 3, 4 తేదీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము, ఆచార్య ఎల్. వేణుగోపాల్ రెడ్డి సెమినార్ హాల్‌లో జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయసదస్సు జయప్రదం చేయాలని విసి పి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి వర ప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ, ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ ధనలక్ష్మి, ప్రోగ్రామర్ బి.కోటేశ్వరరావు తదితరులు బ్రోచర్ ఆవిష్కరించారు. పరిశోధన విద్యార్థులు, అద్యాపకులు , సామాజిక వేత్తలు తమ పరిశోధనా పత్రాలను డిసెంబర్ 16వ తేదీలోపు అందేలా పంపాలని త్రిమూర్తి రావు తెలిపారు.

నేడు వర్సిటీకి రానున్న రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి రాజ్యసభ సభ్యులు, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ వి. విజయసాయిరెడ్డి మంగళవారం ఉదయం 11 గంటలకు యూనివర్సిటీకి రానున్నారు. ఇటీవల యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన వర్శిటీ అభివృద్ధిని అభినందిస్తూ ఎంపి నిధుల నుండి రూ. 50 లక్షలు డొనేషన్ గా ప్రకటించారు. వర్సిటీలో ఉన్న ఇంకు బేషన్ సెంటర్లను బలోపేతం చేసే ఉద్దేశంతో ఆయన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ - మిషన్ లెర్నింగ్- ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ టెక్నాలజీ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటుకు నిధులను ప్రకటించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాల భవనాన్ని కూడా విజయసాయి రెడ్డి ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.



బాల కార్మికుల విముక్తికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ చైల్డ్ లేబర్ ఆదేశాల మేరకు నవంబర్ 20వ నుండి డిసెంబర్ 10 వరకు దేశ వ్యాప్తంగా బాల కార్మికులను గుర్తించి వారిని ఆయా వృత్తుల నుండి బయటకు తీసుకొచ్చి వారికి విద్యా హక్కు చట్టం ప్రకారం బడిలో చేర్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొనారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ వాహనాన్ని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి , జేసీ జి.రాజకుమారి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఏ. గాయత్రిదేవి, డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కార్మిక శాఖ , పోలీస్ శాఖ , చైల్డ్ వెల్ఫేర్ కు సంబంధించిన అన్ని శాఖలతో టీముగా ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హెూటల్స్ , పరిశ్రమలలో గాని, మరే ఇతర ప్రాంతాలలో బాల కార్మికులు పని చేస్తున్నట్లు తెలిస్తే హెల్ప్ లైన్ నెం.1098 కు తెలియజేయాలని, వారికి విముక్తి కలిగించి యాజమాన్యంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ పి. శ్రీఖర్, ఐసీడీఎస్ పీ.డీ ఉమాదేవి , కార్మిక శాఖ, పోలీస్ శాఖఅధికారులు పాల్గొన్నారు.

స్పందనకు ఫిర్యాదుల వెల్లువ

ప్రజాశక్తి-గుంటూరు

స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి , డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, ఆర్డీఓ పి. శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 237 అర్జీలను స్వీకరించారు.అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా ఫిర్యాదులను నాణ్యతగా పరిశీలించాలన్నారు. రీఓపెన్ అయిన పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి శాఖల వారీగా పెండింగ్‌లో అర్జీల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ తగు సూచనలు చేశారు. జిల్లాలో ఖాళీగా వున్న 14 యండీయు వాహన ఆపరేటర్ల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఆడుదాం ఆంధ్రా, ఓటర్ల జాబితాలపై అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష చేశారు.కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్ , మెప్మా , హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు వెంకటనారాయణ, వేణుగోపాల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

మా భూమిని ఆన్‌లైన్‌లో వేరొకరి పేరుతో మార్చారు

పశర్ల శేషిరెడ్డి, విజయలక్ష్మీ, లాం గ్రామం

లాం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 310-3లో ఉన్న తమ భూమిని మీభూమి పోర్టల్‌లో వేరొకరు వారి పేరుతో మార్చుకున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ పశర్ల శేషిరెడ్డి, ఆయన సతీమణి విజయలక్ష్మి అర్జీ అందచేశారు.లాంలో తమ తండ్రి చిన్నరెడ్డమ్మ ఉరఫ్ చిన్నపరెడ్డికి వారసత్వంగా వచ్చిన య.1-04 సెంట్లు ఉందని, అందులో య.0-10 సెంట్లు తనకు తన తండ్రి నుండి 2022లో పసుపు కుంకుమ కింద వచ్చిందన్నారు. అయితే లాంకు చెందిన కారసాల శ్రీనివాసరెడ్డి తండ్రి మల్లారెడ్డి వారి కుటుంబ సభ్యులు మీభూమి పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో తమ పేరు తొలగించి, వారి పేరుతో మార్చుకున్నారన్నారు. కావున త్వరలో జరిగే రీసర్వేలో తమ భూమిని తమ తమకు చెందే విధంగా ఆన్‌లైన్‌లో పేరు మార్చాలని కోరారు.





ఈద్గాను కూల్చకుండా కాపాడాలి

నగరంపాలెంలోని ఈద్గాను కూల్చి, కొత్త నిర్మాణం చేస్తామని అంజుమన్ ఇస్లామియా కమిటీ స్వయం ప్రకటిత అధ్యక్షులు కర్నూమ ప్రకటించటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు సయ్యద్ ముజీబ్ అన్నారు. ఈమేరకు స్పందనలో టిడిపి నాయకులు అర్జీ అందచేశారు. కలెక్టర్ వక్ఫ్‌బోర్డ్ ఇన్‌స్పెక్టర్‌ను పిలిచి అడిగారని, ఈద్గాను పడగొట్టాలనే విషయం వారి దృష్టిలో లేదని తెలిసిందన్నారు. ఈద్గాకు వందేళ్ల చరిత్ర ఉందని, ముస్లిం లకు ఎంతో పవిత్రమైందన్నారు. దానిని అధికారులు పరిశీలించి, చారిత్రా త్మక కట్టమైన ఈద్గాను కాపాడాలన్నారు. ఈద్గా రక్షణకు టిడిపి తరపున అవసరం అయితే న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. అర్జీ ఇచ్చిన వారిలో టిడిపి నాయకులు సయ్యద్ సర్దార్, సయ్యద్ షబ్బీర్ పాల్గొన్నారు.

పిడుగుపాటు బాధితుడిని ఆదుకోవాలి



పిడుగుపాటుకు గురైన మేడికొండూరు మండలం, డోకిపర్రు శాంతినగర్‌కు చెందిన గుంజి వీరాంజనే యులుకు ప్రభుత్వం నుండి పరిహారం ఇవ్వాలని కోరుతూ ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య, నాయకులు వల్లెపు బాల అంకమ్మ, బాధితుడు వీరాంజనేయులు స్పందనలో అర్జీ అందచేశారు. ఈ ఏడాది జులైలో తాను సాతులూరు గ్రామ పరిధిలో పనికి వెళుతుండగా, పిడుగుపడి కుడిచేయి మణికట్టు తొలగించారని, వీపు కింద, తలకు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. తాపీ పనిచేస్తూ జీవిస్తున్నానని, ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారన్నారు. నాదెండ్ల తహశీల్దారు పిడుగుపాటు ఘటనను ధృవీకరించారన్నారు. కావున ప్రకృతి వైపరిత్యం కింద తనకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించి, ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.


జిఎంసి స్పందనకు 27 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు రీఓపెన్ అయితే విభాగాధిపతే నేరుగా పరిశీలించాలని నగర అదనపు కమిషనర్ లక్ష్మీ శివజ్యోతి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి స్పందన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 27 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, రవీంద్ర, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ శివన్నారాయణ తదితరులున్నారు.

కుళాయి కనెక్షన్లు ఇవ్వాలనిసిపిఎం వినతి

స్థానిక మహాత్మాగాంధీ ఇన్నర్ రింగురోడ్డు, ప్రగతి నగర్‌లో ఇంటింటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు జిఎంసి గ్రీవెన్స్‌లో అదనపు కమిషనర్ లక్ష్మీ శివజ్యోతికి అర్జీ అందచేశారు. ఏడు నెలల క్రితం కాలనీకి తాగునీటి పైపులైన్లు వేశారని, కానీ ఇంత వరకూ ఇంటింటి కనెక్షన్లు ఇవ్వలేదని సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు తెలిపారు. కాలనీలో బోర్లు ఉన్నా నిర్వహణ చేయించ కపోవటం వల్ల తాగునీటికి ఇబ్బంది పడుతున్నా మన్నారు. కావున బోర్లు రిపేరు చేయిం చాలని, తాగునీటి కుళాయిలు ఇచ్చేలోగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. అదనపు కమిషనర్ స్పందిస్తూ టెండర్లు పిలిచామని, వారం రోజుల్లో పనులు మొదలు పెడతామని, ఈలోగా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తామని చెప్పారు. అర్జీ ఇచ్చిన వారిలో సిపియం ప్రగతి నగర్ శాఖ కార్యదర్శి గంట్ల బాబు, సహాయ కార్యదర్శి ఎస్.కె.మస్తాన్‌వలి పాల్గొన్నారు.



తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంకు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-గుంటూరు : తమిళ్‌నాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ 102 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం బ్రాంచ్ మేనేజర్ దినకర్ జేబకుమార్ సోమవారం స్థానిక బి.ఆర్.స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిదర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గుంటూరు-విజయవాడ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు జట్టు విజయం సాధించింది. గెలుపొందిన జట్టుకు, పాల్గొన్న జట్లకు ఏపీ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ పెరవలి కోటిరావు, మెస్సర్స్ తిరుమల కాటన్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్ డైరెక్టర్ కరణం పట్టాభి సీతారామారావు బహుమతులు అందచేశారు.



విజేతలకు బహుమతి అందచేస్తున్న కోటిరావు, తదితరులు